క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

లింగాపూర్: మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అసిస్టెంట్‌కుక్, స్వీపర్ పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి ఏడో తరగతి పూర్తి చేసి ఉండాలన్నారు. వయస్సు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. ఈనెల 7 నుంచి 12 వరకు మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని పేర్కొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా రజనీకాంత్‌రెడ్డి

లింగాపూర్: మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా రజనీకాంత్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఇన్‌చార్జి ఎంపీవో శ్రీనివాస్ వాంకిడి మండలానికి బదిలీ అయ్యారు.

కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు

బెజ్జూర్: మండల కేంద్రంలో 'అసంపూర్తిగా కాంప్లెక్స్ నిర్మాణం' అనే శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ స్పందించారు. సీడీపీ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదనలు పంపించారు. గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి సర్పంచ్ అన్వార్ హుస్సేన్ గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చే విధంగా 15 గదులతో బస్టాండ్ ప్రాంతంలో గ్రామపంచాయతీ భూమిలో నిర్మాణం చేపట్టారు. కొన్ని కారణాలతో సర్పంచ్ సస్పెన్షన్‌కు గురికావడంతో స్లాబ్ వరకు పూర్తి చేసి పనులు నిలిచిపోయాయి. ఎమ్మెల్సీ దండే విఠల్ సీడీపీ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు పంపించారు.

గన్నారంలో ఉపాధి గ్రామసభ

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని గన్నారం గ్రామంలో బుధవారం జాతీయ ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2025–26 సంవత్సరంలో చేపట్టబోయే పనులను ప్రతిపాదించారు. ఎంపీడీవో రమేశ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో బుచ్చన్న, టెక్నికల్ అసిస్టెంట్ దేవేంద్ర, పంచాయతీ కార్యదర్శి గీత పాల్గొన్నారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

రెబ్బెన: రెబ్బెన సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ బుద్దె స్వామిని బుధవారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించారు. నాయకులు పల్లె ప్రకాష్‌రావు, పెసరు మదునయ్య, కొవ్వూరి శ్రీనివాస్, లావుడ్య రమేశ్, దాసరి సాంబగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీమా సేవలు సద్వినియోగం చేసుకోవాలి


చెక్కు అందజేస్తున్న మేనేజర్ కృష్ణ

వాంకిడి: బీమా సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ జాడి కృష్ణ అన్నారు. మండల కేంద్రానికి చెందిన జాడి రేఖ ఇటీవల మృతి చెందగా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం కింద రూ.2 లక్షలు మంజూరైనట్లు మేనేజర్ తెలిపారు. నామిని భర్త జాడి రమేశ్‌కు బుధవారం చెక్కు అందజేశారు. ఫీల్డ్ ఆఫీసర్ శ్రీముఖ్, అకౌంటెంట్ శ్రీనివాస్, క్యాషియర్ మనోజ్, దుర్గం రాకేశ్ పాల్గొన్నారు.

టీఎల్‌ఎంతో విద్యాబోధన చేయాలి


రికార్డులు పరిశీలిస్తున్న ఏసీఎంవో

కెరమెరి: ఆకర్షణీయమైన టీఎల్‌ఎంతో విద్యాబోధన చేయాలని ఏసీఎంవో(అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్) పుర్కు ఉద్ధవ్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలలు రాంజీగూడ, టోకెన్ మోవాడ్, చిన్నపట్నాపూర్, పెద్ద పాట్నాపూర్, చందుగూడ, తోయగూడ, ఆశ్రమ ఉన్నత పాఠశాలలు రాంజీగూడ, బాబేఝరిలను సందర్శించారు. విద్యార్థులతో బోర్డుపై రాయించి, చదివించారు. ప్రతీ విద్యార్థికి చదవడం రాయడం రావాలన్నారు. రికార్డులను నమోదు చేయాలని, ఎండీఎం ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. ఆయన వెంట ఎస్సీఆర్‌పీ చహకటి శ్యాంరావు, హెచ్‌ఎం పాల్గొన్నారు.

సర్వే ప్రారంభం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైంది. అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులు సర్వే తీరును ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు.


దహెగాం: సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్


బెజ్జూర్: మర్తిడి గ్రామంలో స్టిక్కర్ అంటిస్తున్న సిబ్బంది

దహెగాం: సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించాలని తహసీల్దార్ కవిత, మండల ప్రత్యేకాధికారి సజీవన్ కోరారు. బుధవారం ప్రారంభమైన సర్వేను మండలంలోని ఐనం గ్రామంలో తహసీల్దార్, హత్తినిలో మండల ప్రత్యేకాధికారులు పరిశీలించారు.

లింగాపూర్: మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో సర్వే ప్రారంభమైంది. విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే కోసం ఎన్యూమరేటర్లు, ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారు. అనంతరం స్టిక్కర్ అంటివేశారు.

బెజ్జూర్: సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రారంభించినట్లు మండల ప్రత్యేక, నోడల్ అధికారి నదీమ్ తెలిపారు. మండలంలోని మర్తిడి గ్రామంలో చేపట్టిన సర్వేను పరిశీలించారు. సర్వే కోసం 58 మంది ఎన్యూమరేట్లతో సర్వే సరళిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు 9 మంది సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందన్నారు.

వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

రెబ్బెన: సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తహసీల్దార్ రామ్మోహన్‌రావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, గోలేటిలో ఎంపీడీవో శంకరమ్మ, కొమురవెల్లిలో ఎంపీవో వాసుదేవ్‌లు ఇంటింటి సర్వే ప్రక్రియలో భాగంగా వివరాల నమోదును పరిశీలించారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌ల వారీగా ఇళ్లను సందర్శించి వివరాలు నమోదు చేయాలన్నారు.

కౌటాల: ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే మండలంలోని గ్రామాల్లో అధికారులు ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికీ స్టికర్లను అంటించారు. సర్వేకు అన్ని ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సాయికృష్ణ పాల్గొన్నారు.

కెరమెరి: ఈనెల 8 లోపు ఇంటింటి సర్వే పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేధికారి లక్ష్మి నాయరణ అన్నారు. బుధవారం మండలంలోని మోడి, ఝరి గ్రామాల్లో ఇంటింటి సర్వేలో భాగంగా స్టిక్కర్లు అతికించే విధానాన్ని పరిశీలించారు. ఇంటి యజమాని పేరు, ఇంటి నుంబరు, వార్డు నెంబరు తప్పనిసరిగా పూరించి స్టిక్కర్ అతికించాలన్నారు. మొదటి రోజు 35 శాతం సర్వే పూర్తయినట్లు పేర్కొన్నారు.

చింతలమానెపల్లి: మండలంలో ఆయా గ్రామాల్లో సర్వే ప్రారంభమైంది.76 మంది ఎన్యుమరేటర్లు, 8 మంది సూపర్‌వైజర్లు సర్వేలో పాల్గొని వివరాలు నమోదు చేశారు. తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎంపీవో సుధాకర్‌రెడ్డి, అధికారులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈడీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సాలేగూడ గ్రామంలో నిర్వహించిన సర్వేను పరిశీలించారు. ఇంటి యాజమానితో పూర్తి వివరాలు తెలుసుకొని ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు.

పెంచికల్‌పేట్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సర్వే ప్రారంభమైంది. ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరుగుతూ సర్వే నిర్వహించారు. తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీవో అల్బర్ట్, సూపర్‌వైజర్లు పరిశీలించి పలు సూచనలు చేశారు.

వాంకిడి: సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి రాథోడ్ బిక్కు సూచించారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమగ్ర సర్వేను తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈవో శివచరణ్‌లతో కలిసి పరిశీలించారు.


చింతలమానెపల్లిలో..


లింగాపూర్: స్టిక్కర్ వేస్తున్న సిబ్బంది


రెబ్బెన: వివరాలు పరిశీలిస్తున్న తహసీల్దార్


కెరమెరి: పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో

సమగ్ర సర్వేకు సహకరించాలి

ఆసిఫాబాద్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కులగణన సర్వేకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేశ్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో సంఘ భవనంలో మాట్లాడారు. వ్యక్తుల వివరాలను సక్రమంగా నమోదు చేసే విధంగా చెప్పాలన్నారు. తెలంగాణలో జరిగే సామాజిక సర్వేతో వెనుకబడిన తరగతి కుటుంబాల్లో వెలుగులు సాధ్యమవుతాయన్నారు. సమావేశంలో వైరాగడె మారుతిపటేల్, నాగోశె శంకర్, విశ్వనాథ్, నారాయణ, ఆనంద్‌రావ్ పాల్గొన్నారు.

బెజ్జూర్: కులగణన సర్వే సక్రమంగా జరిగేలా చూడాలని ఆదివాసీ కొలవార్ సేవా సంఘం బెజ్జూర్ మండల అధ్యక్షుడు పెద్దల సంతోష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులను కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారులకు తగు సమాచారం ఇచ్చి కులగణన సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మనేపెల్లి మల్లేశ్, పోల్క వెంకటేశ్, బుర్రి భీమేష్, మేకల రాజు, గొర్రిపెల్లి రామయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

రెబ్బెన: కుమ్మర కులస్తులు సర్వే అధికారులకు కులం పేరును కుమ్మరగా రాయించుకోవాలని కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరి మల్లేశ్ కోరారు. ప్రభుత్వ గెజిట్‌లో ఉన్న విధంగా సర్వే అధికారులకు స్పష్టంగా తెలియచేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న కుమ్మర యువకులు ప్రతీ కుమ్మర కులస్తుడి ఇంటికి వెళ్లి కుమ్మర అనే పదము రాయించేలా చూడాలన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఎఫ్‌ఎల్‌సీ అంజన్న

దహెగాం: మండల కేంద్రంతో పాటు పెసరికుంట గ్రామాలో బుధవారం సహకార సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఎల్‌సీ అంజన్న మాట్లాడుతూ.. ప్రధానమంత్రి జీవన్ యోజన, అటల్ యోజన పథకాల గురించి వివరించారు. నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ రూపే కార్డులను వినియోగించుకోవాలన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం సెక్రటరీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో

కౌటాల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఎంఈవో గావుడే హన్మంతు అన్నారు. బుధవారం తలోడి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యనందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, సీఆర్పీ ప్రకాశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్డు



దహెగాం మండల కేంద్రం నుంచి పెంచికల్‌పేట్ ఎక్స్ రోడ్డు వరకు ఉన్న బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళలో గుంతలు కనిపించక ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – దహెగాం

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


సిబ్బందితో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

దహెగాం: కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి సజీవన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం మెనూను పరిశీలించారు. వంట గదిని పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతంను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో రాజేందర్, కేజీబీవి సిబ్బంది ఉన్నారు.

షీటీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్‌రూరల్: భరోసా, షీటీం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని కేరళ మోడల్ సూత్కల్‌లో విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కల్పించారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, బాల్యవివాహ నిరోధక చట్టం గురించి వివరించారు. అత్యాచార బాధితులు భరోసా సెంటర్‌ను ఎలా ఆశ్రయించాలి, వారికి భరోసా సెంటర్‌లో లభించే సదుపాయాలను తెలియజేశారు. కార్యక్రమంలో భరోసా టీం ఇన్‌చార్జి తిరుమల, షీటీం సభ్యులు రమాదేవి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం తనిఖీ


విద్యార్థులతో చదివిస్తున్న హెచ్‌ఎం

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని భవిత కేంద్రంతో పాటు ఎల్కపల్లి ప్రాథమిక కేంద్రాన్ని బుధవారం కాంప్లెక్స్ హెచ్‌ఎం యాదగిరి తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎల్కపల్లి పాఠశాలలో రికార్డులను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ఐఈఆర్‌పీ సుజాత, హెచ్‌ఎం వనిత, సీఆర్‌పీ శ్యాంసుందర్, తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన


మాట్లాడుతున్న సీఐ రవీందర్


అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్‌అర్బన్: రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు బుధవారం జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సీఐ రవీందర్ అవగాహన కల్పించారు. విశ్రాంత ఉద్యోగులకు ఏటీఎం, మొబైల్ ద్వారా ఏ విధంగా డబ్బులు దొంగలించబడుతున్నాయి, వాటి నుంచి డబ్బులు పోకుండా ఎలా జాగ్రత్తపడాలనేది వివరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలన్నారు. ఎస్సై రాజేశ్వర్, విశ్రాంత ఉద్యోగులు కర్ణాగౌడ్, శ్రీరాములు, నర్సయ్య, కుమార్‌స్వామి, సత్తమ్మ, శ్యాంరావ్, వరలక్ష్మి, గౌరక్క, సూరు, రమేశ్, శంకర్, పోచన్న పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: సైబర్ నేరాలపై గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని పెంచికల్‌పేట్ ఎస్సై కొమురయ్య, టీజీబీ ఎల్కపల్లి శాఖ మేనేజర్ రామకృష్ణ అన్నారు. మండలంలోని పెంచికల్‌పేట్ గ్రామంలో బుధవారం అవగాహన కల్పించారు. ఖాతా వివరాలు గోప్యంగా ఉంచుకోవాలని, ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. మోసాలు జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం బ్యాంకులో ఖాతాదారులకు అందిస్తున్న పథకాలను మేనేజర్ గ్రామస్తులకు వివరించారు.

తిర్యాణి: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని ఎస్సై మాధవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు మంగి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా సైబర్ నేరాలకు గురితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు చెప్పవద్దన్నారు.

వాంకిడి: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై పోశెట్టి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఏఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ అడిగినా, బ్యాంకు వివరాలు కోరినా.. తెలియజేయవద్దన్నారు. ముఖ్యంగా యువత షేర్ మార్కెట్, ట్రేడింగ్‌ల ద్వారా మోసపోకుండా జాగ్రత్తపడాలన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

కౌటాల: కౌటాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని బన్నీత్ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నారాయణ్‌సింగ్ తెలిపారు. బుధవారం విద్యార్థిని పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. జోనల్ లెవెల్ అండర్–17 కబడ్డీ పోటీల్లో బన్నీత్ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. కార్యక్రమంలో పీడీ హరికృష్ణ, ఉపాధ్యాయులు రాంచందర్, శ్యామ్‌రావు, రమేశ్, రయీస్ అహ్మద్, కవిత, సంధ్యారాణి, యేసుమణి పాల్గొన్నారు.

రెబ్బెన: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ బాలికల పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని సంకీర్తన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. సిర్పూర్ (యూ)లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్‌స్థాయి అండర్ – 14 కబడ్డీ పోటీల్లో అద్భుత ఆటతీరును ప్రదర్శించటంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ రజిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ దీప్తి, పీఈటీలు స్వరూప, రజిత విద్యార్థినిని అభినందించారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన


ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ఆసిఫాబాద్‌అర్బన్: మండలంలోని మాలన్‌గొంది గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తీరును నిరసిస్తూ బుధవారం మాజీ సర్పంచ్ తిరుపతి, గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఆందోళనకు పీఏసీఎస్ చైర్మన్ అలీబిన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు జాబరి రవీందర్ మద్దతు తెలిపారు. మాజీ సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ.. అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలు ఇవ్వడంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో పారిశుధ్యం లోపించినా.. పట్టించుకోవడం లేదన్నారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి అక్కడకు చేరుకొని తీర్మాణ ప్రతులు అందజేయడంతో ఆందోళన విరమించారు.

'పెట్టుబడిదారులకు వత్తాసు'


మాట్లాడుతున్న సతీశ్

కెరమెరి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతున్నాయని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సతీశ్, సహాయ కార్యదర్శి జాఫర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంగీత, కార్యదర్శిగా కిరణ్‌ను ఎన్నుకున్నారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదున్నారు. కేంద్ర ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చాక విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు.

చేప పిల్లలు విడుదల


చేప పిల్లలు వదులుతున్న అధికారులు

బెజ్జూర్: మండల కేంద్రంలోని గోళ్లబాయ్ చెరువులో బుధవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలను విడుదల చేశారు. చేప పిల్లలు పెరగడంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు మధుకర్, నరేశ్, రామ్‌రాజ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తుకారాం, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు సూర్ల ఇస్తారి, గుమ్ముల బాలయ్య, పాకాల బిచ్చయ్య, గాండ్ల వాగయ్య, గుమ్ముల శ్రీనివాస్, గాండ్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 3ను పునరుద్ధరించాలి

చింతలమానెపల్లి: ఏజెన్సీ ప్రాంతాల్లో జీవో 3ను పునరుద్ధరించాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలాండి లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలంలోని బాబాపూర్ ఆశ్రమ పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అనేక ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఐటీడీఏ ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల తిరుపతి, మడావి పోచాని, పెందోర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

చదవడం, రాయడం రావాలి

కెరమెరి: విద్యార్థులకు చదవడం, రాయడం రావాలని ఎంఈవో ఆడే ప్రకాశ్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. కొందరు సరైన విధంగా చదవక పోవడంతో అందరు చదివేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే మాసంలో నాస్ పరీక్షలు నిర్వహించనున్న దృష్ట్యా అందరూ చక్కగా పరీక్షలు రాసేలా సిద్ధం చేయాలన్నారు.

సన్మానం

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని ఆరెగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధాయుడిగా పనిచేసిన దుప్త శంకర్‌కుమార్ గత నెలలో ఉద్యోగ విరమణ పొందగా.. ఆయనను బుధవారం ఘనంగా సన్మానించారు. ఆరెగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పర్శ చంద్రశేఖర్ మాట్లాడుతూ శంకర్ కుమార్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, లక్ష్మయ్య, బాబురావు, దామోదర్, బలరాం, గంగారాం, లక్ష్మణ్, నగేశ్, అరుణ్‌కుమార్, రవి,నగేశ్, జిత్తు నాయక్ పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా: 9010608462
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కొమురంభీం ఆసిఫాబాద్ :
తిరుపతి, ACO - 7997958206
సిర్పూర్ కాగజ్‌నగర్ : కె.సాయికుమార్, S.R. - 7672055661
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899